క్లుప్తంగా

రజకులకు రక్షణ చట్టం అమలు చేయాలి



హోంమంత్రికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం : విజయవాడ ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర హోంమంత్రి తానేటి వనితను ఉమ్మడి గోదావరి జిల్లాల రజక సంఘం అధ్యక్షుడు చాటపర్తి పోసిబాబు, రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. రజకుల సమస్యలను మంత్రి వనితకు వివరించారు. అనంతరం పోసిబాబు మాట్లాడుతూ రజకులపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని, రజక మహిళలకు అండగా రక్షణ చట్టం అమలు చేసే విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లాలని మంత్రిని కోరినట్లు చెప్పారు.

ఆక్రమణలను తొలగించండి



ఎంపీ శ్రీధర్‌కు వినతిపత్రం అందచేస్తున్న రైతులు

చింతలపూడి : చింతలపూడి పెద్ద చెరువు ఆక్రమణలను తొలగించాలని కోరుతూ ఆయకట్టు రైతులు గురువారం ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబును కలిసి వినతిపత్రం అందచేశారు. పట్టణంలో పెద్ద చెరువు ఏళ్ల తరబడి ఆక్రమణకు గురవుతూ వస్తోందని రైతులు చిట్లూరి అంజిబాబు, అలపాటి పట్టాభి ఎంపీ శ్రీధర్‌కు వివరించారు. చెరువును కొలతలు వేయించి ఆక్రమణలను తొలగించాలని కోరారు. దీనిపై చర్యలు తీసుకుంటానని ఎంపీ హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో గడ్డమడుగుల రాజేష్‌నాయుడు, ఎ శ్రీధర్, నరసింహరావు ఉన్నారు.

వేంపాడులో విచారణ

ద్వారకాతిరుమల: వేంపాడు ఎస్సీ కాలనీలోని మినీ అంగన్‌వాడీ కేంద్రం నిర్వాహకురాలిపై వచ్చిన ఆరోపణలపై జంగారెడ్డిగూడెం ఐసీడీఎస్ సీడీపీఓ పి.బ్యూలా గురువారం విచారణ జరిపారు. అంగన్‌వాడీ కేంద్ర నిర్వాహకురాలు యంత్రపాటి తంబి అంగన్‌వాడీ సెంటర్‌ను సక్రమంగా నడపడం లేదని ఇటీవల గ్రామానికి చెందిన పలువురు జగనన్నకు చెబుదాంలో ఫిర్యాదు చేశారు. దీనిపై సీడీపీఓ బ్యూలా, సూపర్‌వైజర్ మేరి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు.

ఇంటింటికీ తాగునీటి కుళాయి

కొయ్యలగూడెం: సీతంపేట గ్రామంలో ఇంటింటికి తాగునీటి కుళాయి పథకం గురువారం ప్రారంభించారు. జలజీవన్ మిషన్ నిధులు రూ.20 లక్షలతో పైపులైన్లు, కుళాయిల నిర్మాణం చేపట్టినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, ఎంపీపీ గంజిమాల రామారావు, సర్పంచ్ తోటకూర పద్మావతి, ఉప సర్పంచ్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

కుక్కలకు రేబీస్ వ్యాక్సిన్లు

కామవరపుకోట : ప్రపంచ సంక్రమిత వ్యాధుల దినోత్సవం సందర్భంగా మండలంలో పశువుల ఆసుపత్రుల్లో కుక్కలకు యాంటీ రేబీస్ టీకాలు కార్యక్రమం నిర్వహించారు. మండలంలో 187 కుక్కలకు యాంటీ రేబీస్ టీకాలు వేసినట్లు తడికలపూడి పశు వైద్య అధికారి వేలంకిని సుప్రియ తెలిపారు.

జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం ప్రాంతీయ పశువైద్యశాలలో జునోసిస్ డే సందర్భంగా రేబీస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి ప్రారంభించారు. శిబిరంలో సుమారు 63 కుక్కలకు రేబీస్ వాక్సిన్ వేసినట్లు ప్రాంతీయ పశువైద్యశాల సహాయక సంచాలకులు డాక్టర్ పీఎస్‌వీ శేఖర్ దొర తెలిపారు.

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి) : జీలుగుమిల్లి ప్రాంతీయ పశువైద్యశాల ఆవరణలో గురువారం సుమారు 55 పెంపుడు కుక్కలకు రేబీస్ నివారణ టీకాలు వేసినట్లు జీలుగుమిల్లి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.సాయిబుచ్చారావు తెలిపారు.

లింగపాలెం : పెంపుడు కుక్కలకు రేబీస్ నివారణ టీకాలు వేయించాలని ధర్మాజీగూడెం వెటర్నరీ సహాయ సంచాలకులు రామకృష్ణ ప్రసాద్ అన్నారు. గురువారం 90 కుక్కలకు ఏఆర్‌వీ టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు.



చింతలపూడి : సీతానగరంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్ల అందజేత



కామవరపుకోట : ఆడమిల్లిలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం



కొయ్యలగూడెం : సీతంపేటలో ధ్రువీకరణ పత్రాల అందజేస్తున్న ప్రజాప్రతినిధులు



టి.నరసాపురం : ఏపుగుంటలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



లింగపాలెం : భోగోలులో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాల అందజేత

అర్హులకు మేలు చేకూర్చేందుకే జగనన్న సురక్ష



ద్వారకాతిరుమల : జి.కొత్తపల్లిలో ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



జంగారెడ్డిగూడెం : అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి



బుట్టాయగూడెం : రెడ్డిగణపవరంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్ల అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కాతిరుమల : జగనన్న సురక్ష కార్యక్రమంతో గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని జి.కొత్తపల్లిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తలారి ముందుగా పలువురు లబ్ధిదారులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను, కౌలు రైతులకు కౌలు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వినతులను పరిష్కరించడం, అర్హులందరికీ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, మండల సచివాలయాల కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, సర్పంచ్ కస్సే శ్రీహరిరావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసరి ఏసురత్నం, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రతి సేవ ఇంటి ముంగిటకే

జంగారెడ్డిగూడెం : కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రతి సేవ ఇంటిముంగిటకే తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. జంగారెడ్డిగూడెం సీతారామ స్వామి కాలక్షేప కళ్యాణ మండపంలో 2వ సచివాలయం పరిధిలోని మూడు వార్డులకు సంబంధించి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె 524 ధ్రువీకరణ పత్రాలను నాయకులతో కలిసి ఆమె అందజేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ముప్పిడి అంజి, పార్టీ పట్టణాధ్యక్షులు పీపీఎస్ చంద్రరావు, పట్టణ సచివాలయాల కన్వీనర్ చనమాల శ్రీనివాస్, కౌన్సిలర్ మేకా రమాదేవి, ఐసీడీఎస్ రీజనల్ చైర్మన్ వందనపు సాయిబాల పద్మ, జిల్లా యూత్ అధ్యక్షులు పడమటి గిరిబాబు గౌడ్, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, అధికారులు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికే..

బుట్టాయగూడెం : ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికే జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి అన్నారు. మండలంలోని రెడ్డిగణపవరం సచివాలయం వద్ద గురువారం జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. సర్పంచ్ తెల్లం జయమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సభలో వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మీ, గగ్గులోతు మోహన్‌రావు, ఆరేటి సత్యనారాయణ తదితరులు లబ్ధిదారులకు సుమారు 610 సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

జగనన్న సురక్షతో ప్రజలకు మేలు

చింతలపూడి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎంపీపీ డా బి.రాంబాబు నాయక్ అన్నారు. సీతానగరం గ్రామ సచివాలయం వద్ద గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ కృష్ణజ్యోతి మాట్లాడుతూ వలంటీర్ల సర్వేలో 405 మంది నుంచి దరఖాస్తులు అందాయని అందరికీ ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ గాయం మల్లేశ్వరి, మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

తక్షణ పరిష్కారానికే జగనన్న సురక్ష

కామవరపుకోట : ప్రజల సమస్యల తక్షణ పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమం అని జెడ్పీటీసీ కడిమి రమేష్, ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి అన్నారు. మండలంలో ఆడమిల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

సీతంపేటలో జగనన్న సురక్ష

కొయ్యలగూడెం : సీతంపేటలో సర్పంచ్ తోటకూర పద్మావతి ఆధ్వర్యంలో గురువారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, ఎంపీపీ గంజిమాల రామారావు, మండల ప్రత్యేక అధికారి డీఈవో ఎస్‌వీ రవిసాగర్ లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. పార్టీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబర్ గంజిమాల దేవి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు, అధికారులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం రూరల్ : పలు గ్రామాల్లో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు వామిశెట్టి హరిబాబు తెలిపారు. ఉదయం 9 గంటలకు కేతవరం, 10 గంటలకు తిరుమలాపురం గ్రామాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఎమ్మెల్యే ఎలీజా పాల్గొంటారని ఆయన చెప్పారు.

ఏపుగుంటలో జగనన్న సురక్ష

టి.నరసాపురం : సంక్షేమ పథకాలను అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శ్రీనురాజు అన్నారు. ఏపుగుంట గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 595 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. సర్పంచ్ శ్రీదేవి, ఎంపీటీసీ సులకాని నరసింహారావు, పెదబాబు, సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

లింగపాలెం : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరాలని లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు వైస్ చైర్మన్ దయాల నవీన్‌బాబు అన్నారు. గురువారం భోగోలులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. సర్పంచ్ తాడేపల్లి శాంతరావు, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు, పార్టీ నేత మునునూరి వెంకటేశ్వరరావు, అన్నపనేని శాంతరావు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పెదరావిగూడెంలో జగనన్న సురక్ష

కుకునూరు : జగనన్న సురక్ష కార్యక్రమం పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జెడ్పీటీసీ కుంజా నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం పెదరావిగూడెం సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్షలో పలువురు లబ్ధిదారులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

జగనన్న సురక్షతో సత్వర పరిష్కారం

జంగారెడ్డిగూడెం : సమస్యల వేగవంతమైన పరిష్కారానికి జగనన్న సురక్ష వేదికగా నిలుస్తోంది. అక్కడికక్కడే పరిష్కారమయ్యే సమస్య నుంచి గరిష్టంగా రెండు రోజుల్లో పరిష్కారం అయ్యే సమస్యల వరకు సురక్ష కార్యక్రమం ద్వారా పరిష్కారం లభిస్తోంది. ముఖ్యంగా 11 సేవలు ఈ కార్యక్రమం ద్వారా ఉచితంగా అందిస్తున్నారు. సచివాలయాల వారీగా క్యాంపులు నిర్వహించి సమస్య పరిష్కారానికి కృషిచేస్తున్నారు. ఏదైనా కారణాలతో అర్హత ఉండి కూడా లబ్ధి పొందని వారికి ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూర్చే విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. కార్యక్రమం ద్వారా కుల, ఆదాయ, వివాహ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కు మొబైల్ నెంబర్ అనుసంధానం, మ్యూటేషన్ లావాదేవీలు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, పంట సాగు హక్కు పత్రం, కొత్త రేషన్‌కార్డులు, హౌస్ హోల్డింగ్ మ్యాప్ తదితర సేవలను ఉచితంగా అందిస్తున్నారు. ఇందుకు గాను వలంటీర్‌లు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు.

ప్రజలకు ఎంతో ఉపయోగం



ఎ.పోలవరం గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో నేను కుల ధ్రువీకరణ పత్రాన్ని తీసుకున్నాను. మండల కేంద్రాలకు వెళ్లి పొందే ధ్రువీకరణ పత్రాలు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అధికారులు మా గ్రామానికి వచ్చి అందించారు. ప్రతి కుటుంబంలో ఏదో ఒక సర్టిఫికెట్ తప్పనిసరిగా అవసరం ఉంటుంది. జగనన్న సురక్ష ద్వారా సర్టిఫికెట్లు అందించడం గొప్ప విషయం. ఇప్పటివరకు ఇలాంటి ప్రజా ఉపయోగ కార్యక్రమం ఎవ్వరూ చేయలేదు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు.

– కానూరి ప్రసన్న, చిన్నంవారిగూడెం

సమయం, డబ్బు ఆదా



పిల్లల విద్యా అవసరాల నిమిత్తం అవసరమైన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం వలంటీర్‌కు చెప్పారు. వెంటనే వలంటీర్ స్పందించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయడంతో పాటు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. గతంలో వీటి కోసం కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. సమయం, డబ్బు కూడా ఖర్చు అయ్యేది. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఉచితంగానే వీటిని అందజేయడంతో సమయం, డబ్బు ఆదా అయ్యాయి. పేదల ప్రభుత్వం చిరకాలం నిలవాలి.

– కన్నం దుర్గ , జంగారెడ్డిగూడెం

సచివాలయ వ్యవస్థ భేష్



నాకు పింఛను కోసం అర్జీ పెట్టుకునేందుకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరమయ్యాయి. వలంటీర్‌కు విషయం చెప్పగానే వారు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను జగనన్న సురక్ష కార్యక్రమంలో అందజేశారు. గతంలో రేషన్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. కానీ సచివాలయ వ్యవస్థ వచ్చిన తరువాత అన్ని సర్టిఫికెట్లు త్వరగా అందుతున్నాయి. ఇలాంటి సంక్షేమ పాలన కొనసాగాలంటే జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలి.

– పాదిలి వెంకటలక్ష్మి, జంగారెడ్డిగూడెం

గతంలో తిరగాల్సి వచ్చేది



గత ప్రభుత్వాల్లో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేంది. జగనన్న ప్రభుత్వంలో వలంటీర్లు వచ్చి అవసరమైన పత్రాలు తీసుకుని ఎటువంటి ఖర్చు లేకుండా రెండు రోజుల్లోనే ఇంటికి వచ్చి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జగనన్న మళ్లీ సీఎం కావాలి.

– ముత్తంశెట్టి ఆదిలక్ష్మి, జంగారెడ్డిగూడెం

జగనన్న పాలన అద్భుతం



గతంలో ధ్రువీకరణ పత్రాల కోసం డబ్బులు ఇచ్చినా వస్తావో రావో తెలియని పరిస్థితి. జగనన్న ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న నాలుగు రోజుల్లోనే ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఇటీవల రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోగానే వలంటీర్లు ఇంటికీ వచ్చి రేషన్‌కార్డు అందజేశారు. గత ప్రభుత్వాల కన్నా జగనన్న పాలన అద్భుతంగా ఉంది. మళ్లీ జగన్ ప్రభుత్వమే రావాలి. –పెసరగంటి గౌతమి, జంగారెడ్డిగూడెం

రెండు రోజుల్లోనే..



మాకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరంగా కాగా వలంటీర్‌కు తెలియజేశాం. వారు వెంటనే దరఖాస్తు ప్రక్రియ పూర్తిచేసి జగనన్న సురక్ష కార్యక్రమంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. గతంలో ఈ సర్టిఫికెట్ల కోసం కార్యాలయల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. కానీ జగనన్న ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న రెండు రోజులకే సర్టిఫికెట్లు అందాయి. వచ్చే ఎన్నికల్లో కూడా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలి.

– చిటికెల చల్లాయమ్మ, జంగారెడ్డిగూడెం

రూ. 81 లక్షలతో అభివృద్ధి పనులు పూర్తి

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం పట్టణంలో రూ. 81 లక్షల అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. ఆయా అభివృద్ధి పనులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. పట్టణంలోని 2వ వార్డులో రూ. 9.50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, 9వ వార్డులో రూ. 11లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు, 10వ వార్డులో రూ. 10లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. అలాగే 12వ వార్డులో రూ. 25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, 13వ వార్డులో రూ. 12 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, 18వ వార్డులో రూ.13.50 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు పూర్తయ్యాయి.

శంకుస్థాపనలు

పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. 7వ వార్డులో రూ. 11లక్షలతో నిర్మించే సీసీరోడ్డుకు, 9వ వార్డులో ఆర్‌సీసీ కల్వర్టు, సీసీరోడ్డుకు రూ. 10 లక్షలు వెచ్చించనున్నారు. అలాగే బాట గంగానమ్మ లేఅవుట్‌కాలనీలో రూ. 25 లక్షలతో సీసీరోడ్లు నిర్మించేందుకు నిర్దేశించారు. మున్సిపల్ కార్యాలయానికి లిఫ్ట్ ఏర్పాటు, స్టోర్ రూమ్స్‌కు, 6వ వార్డుల రూ.15లక్షలతో ఆర్‌సీసీ డ్రెయిన్‌కు, 11వ వార్డులో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు, 2వ వార్డులో రూ. 16 లక్షలతో సీసీ రోడ్లు, అలాగే 25వ వార్డులో రూ.15 లక్షలు, 20వ వార్డులో రూ. 10 లక్షలు, రాజీవ్‌నగర్‌లో రూ.36 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ నెల 8వ తేదీన దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా పట్టణంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా, ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారు.



జంగారెడ్డిగూడెంలో పూర్తయిన సీసీ రోడ్డు

విజిలెన్స్ తనిఖీలు

జంగారెడ్డిగూడెం రూరల్ : జంగారెడ్డిగూడెం మండలం తాడువాయిలో ఉద్దగిరి సత్యనారాయణకు చెందిన ఎరువులు, పురుగుమందుల దుకాణంలో గురువారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. విజిలెన్స్ సీఐ పి.శివరామకృష్ణ, విజిలెన్స్ ఏవో పి.సురేష్ మండల వ్యవసాయాధికారి కేవీఎస్ పోశారావుతో కలిసి తనిఖీలు చేశారు. ప్రభుత్వం నిషేధించిన 20 లీటర్ల గ్లిసెల్ కలుపు మందును స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.16,475 ఉంటుందని విజిలెన్స్ సీఐ శివరామకృష్ణ తెలిపారు. దుకాణం యజమాని సత్యనారాయణపై కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

వ్యక్తికి గాయాలు

బుట్టాయగూడెం : మండలంలోని రామారావుపేట వద్ద టాటా మేజిక్ ఢీకొట్టిన ఘటనలో ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. దొరమామిడికి చెందిన నక్కా రంగారావు అనే వ్యక్తి రామారావు పేట గ్రామ శివారులో పని ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరి వస్తుండగా రామారావుపేట అడ్డ రోడ్డు వద్ద మచిలీపట్నం నుంచి గుబ్బల మంగమ్మ గుడికి వెళ్తున్న టాటా మేజిక్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో రంగారావుకు గాయాలు కాగా స్థానికులు అతడిని ఆస్పత్రికి తరలించారు.

ప్రజాశ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం



భోగోలులో బ్రోచర్‌ను అందిస్తున్న ఎలీజా

లింగపాలెం : గడపగడపకూ అభివృద్ధి, సంక్షేమం అందజేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. లింగపాలెం మండలం భోగోలు గ్రామంలో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సర్పంచ్ తాడేపల్లి శాంతరావు, పార్టీనాయకులతో కలసి గ్రామంలో ఇంటింటికీ పర్యటించారు. ప్రభుత్వ పథకాలను వివరించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు వైస్ చైర్మన్ దయాల నవీన్‌బాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, ఏఎంసీ డైరెక్టర్ కె రామకృష్ణ పాల్గొన్నారు.

వేధింపులపై కేసు నమోదు

జంగారెడ్డిగూడెం : వేధింపులపై మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ పీసీహెచ్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జంగారెడ్డిగూడెంలో నివాసం ఉంటున్న కేసిరెడ్డి సునీతకు వివాహం కాగా 2010లో భర్త చనిపోయాడు. ఆమెకు ఒక కుమారుడు ఉన్నాడు. జంగారెడ్డిగూడెంకు చెందిన బోనగిరి త్రినాథ్ ఆమెను, ఆమె కుమారుడిని సంరక్షిస్తానని చెప్పి వివాహం చేసుకున్నాడు. అయితే అప్పటికే త్రినాథ్‌కు వివాహమై భార్య చనిపోగా, అతనికి కుమారుడు ఉన్నాడు. సునీతను వివాహం చేసుకునే సమయంలో తనకు శారీరిక వాంఛలు లేవని పేర్కొన్నాడని, వివాహమైన తరువాత నుంచి శారీరిక వాంఛలు తీర్చమంటూ ఆమెను వేధిస్తున్నాడని, ఈ క్రమంలో జూన్ 30న తీవ్రంగా కొట్టి గాయపర్చాడని, ఇందుకు అతనికి మరో నలుగురు సహకరించారని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాగా సునీత ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతోందని, ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ తెలిపారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



చింతలపూడిలో బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా

చింతలపూడి : మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని గురువారం చింతలపూడిలో ఘనంగా నిర్వహించారు. ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద ఉన్న జగ్జీవన్‌రామ్, డా బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, దళిత నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత హక్కుల పరిరక్షణకు జగ్జీవన్‌రామ్ కృషి చేశారని కొనియాడారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఉన్న సమయంలో దేశంలో హరిత విప్లవం సాధించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఆతుకూరి సుబ్బారావు, పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, ఎస్.దుర్గారావు, కె.ఏలియ్య, సీహెచ్ జ్ఞానారెడ్డి, మిరియాల దిలీప్, చందూరి నాగేశ్వరరావు, దారా పేర్రాజు, ప్రసాదరాజు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : దేశం కోసం జగ్జీవన్‌రామ్ నడిచిన బాటలోనే ప్రతి ఒక్కరూ నడవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. జంగారెడ్డిగూడెం వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు పీపీఎస్ చంద్రరావు అధ్యక్షతన బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి నిర్వహించారు. ఏలూరు రోడ్‌లో ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, బత్తిన చిన్న, 6వ వార్డు కౌన్సిలర్ నేకూరి కిషోర్, సంకు సురేష్, తదితరులు పాల్గొన్నారు. నవచైతన్య అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ వర్ధంతిని నిర్వహించారు. ఏలూరు రోడ్డులోని బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.